విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 14, ఆగష్టు 2024

సాంకేతిక నిపుణులతో స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ : తుంగభద్ర డ్యాం గేటు కొట్టుకు పోవడంపట్ల తక్షణమే స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్‌లు మాట్లాడుతూ తుంగభద్ర ప్రాజెక్టు గేటు వరద ఉధృతికి గేటు కొట్టుకుపోవడం వల్ల నీరు వృధాగా పోయిందని, అధికారులు తక్షణమే గేటు ఏర్పాటు చేయాలన్నారు. వెనుకబడిన ప్రాంతాల సాగునీటి రంగం పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణిలో భాగమేనని వారు విమర్శించారు. తుంగభద్ర ప్రాజెక్టు గేటు కొట్టుకపోవడంపై సాంకేతిక నిపుణులతో స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేసి, నీటి వృధాను అరికట్టాలని వారు తెలిపారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టల నిర్మాణ, నిర్వహణలతో పాటు పర్యవేక్షణ సరిగా లేకపోవడం ప్రధాన కారణమన్నారు. రాయలసీమలో అభివృద్ధి చేసిన 20 లక్షల ఎకరాల ఆయకట్టులో కేవలం 8 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు లభించని పరిస్థితి దాపురించిందన్నారు. గేటు కొట్టుకుపోవడం వల్ల రాయలసీమ దిగుప్రాంత రైతులకు పంటలు పండించుకోవడానికి కష్టంగా ఉంటుందన్నారు. తుంగభద్ర, కృష్ణా నదుల్లో నీరు పుష్కలంగా ప్రవహిస్తున్నా రాయలసీమ ఆ నీటిని వినియోగించు కొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాయలసీమలోని ప్రాజెక్టులు ప్రమాద పరిస్థితుల్లో ఉన్న అధికారులు, ప్రభుత్వాలు వాటిని సరిదిద్దడంలో వైఫల్యం చెందారని తెలిపారు. జిల్లాలో అలగనూరు రిజర్వాయర్ కట్టలకు పగుళ్లు, గోరుకల్లు రిజర్వాయర్ రంధ్రాలుపడి నీరు వృధాగా పోతున్నా వెలుగోడు రిజర్వాయర్ నుండి బ్రహ్మ సాగర్‌కి ప్రధాన కాలువ ద్వారా మద్రాసుకు తాగునీరు అందించే కాలువలు ప్రమాద పరిస్థితుల్లో ఉన్నాయన్నారు. 2009 వచ్చిన వరదల్లో సుంకేశుల నుండి కేసీ కాలువ బలహీన పడటం, సుంకేసుల, పోతిరెడ్డిపాడు రిజర్వాయర్ గేట్లు, అన్నమయ్య ప్రాజెక్టు, శ్రీశైలం రిజర్వాయర్, హంద్రీనీవా ప్రధాన కాలువలు, గాలేరు నగరి ప్రాజెక్టులతో సహా రాయలసీమ వ్యాప్తంగా వివిధ రిజర్వాయర్లు, బ్రాంచ్, పంట కాలువల రూపురేఖలు కూడా లేకుండా పోవడం విడ్డూరంగ ఉందన్నారు. సీఏబీఆర్ నిర్వహణలతో పాటు అనేక చెరువుల గట్లు బలహీన పడటం, కృంగిపోవడం, గురురాఘవేంద్ర ప్రాజెక్టులోని ఎత్తిపోతల పథకాలు, చెరువులకు నీరు అందించే వాగులు కాలువల సరిగా లేకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యమే ప్రధాన కారణమన్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాజెక్టుల నిర్వహణకు తక్షణమే నిధులు కేటాయించి రాయలసీమ రైతులను ఆదుకోవాలని విలేకరుల సమావేశంలో వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్, ఓబయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛను కాపాడాలి

విశాలాంధ్ర - నంద్యాల : పత్రికా స్వేచ్ఛను కాపాడాలని ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఎస్పీని కోరారు. వాస్తవాన్ని ప్రచురించిన బనగానపల్లె తెలుగు వార్తా పత్రిక విలేకరి, ఏపీడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు రామదాసు రెడ్డి, అతని కుమారుడు గౌరీశంకర్‌పై అక్రమంగా బనాయించిన కేసును ఎత్తివేయాలని ఏపీడబ్ల్యూజే నంద్యాల జిల్లా కార్యవర్గం మంగళవారం జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణాకు వినతిపత్రం సమర్పించింది. బనగానపల్లె కేంద్రంగా వార్త తెలుగు దినపత్రిక విలేకరిగా పనిచేస్తున్న ఎస్.రామదాసు రెడ్డి తన విధి నిర్వహణలో భాగంగా మండలంలోని సొంత గ్రామమైన జోలాపురం గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన నాగ శశిరేఖ అక్రమంగా కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపట్టగా జిల్లా పంచాయతీ ఆఫీసర్, ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ అధికారులు విచారణ చేపట్టిన విషయాన్ని వార్తాపత్రికతో పాటు మరో దిన పత్రికలను ప్రచురించడం జరిగింది. అధికారులు తెలిపిన వివరాలను మాత్రమే ప్రచురించారు. దీనిని మనసులో పెట్టుకొని సదరు మహిళ రామదాసురెడ్డి, అతని కుమారుడు గొడవపడ్డారని ఫిర్యాదు చేయడం, అందుకు పోలీసులు 152/2024గా అక్రమంగా కేసు నమోదు చేయడం సరైనది కాదన్నారు. వాస్తవం రాసిన వార్త విలేకరిపై అక్రమంగా నమోదైన ఈ కేసుపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి నిజాలను నిగ్గుతెలిసి రామదాసురెడ్డితో పాటు అతని కుమారుడు గౌరీ శంకర్‌పై బనాయించిన అక్రమ కేసును ఎత్తివేయాలని జిల్లా ఎస్పీని కోరినట్లు నంద్యాల జిల్లా ఏపీడబ్ల్యుడబ్ల్యూజే కార్యవర్గం ఈ సందర్భంగా తెలిపింది.

16 నుంచి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - వెలుగోడు : మండలంలో ఈ నెల 16వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్ తెలిపారు. 16న రేగడ గూడూరు, 20న వేల్పనూరు, 23న మోత్కూరు, 27న మాధవరం, 30న తిమ్మనపల్లి, సెప్టెంబర్ 3న అబ్దుల్లాపురం, 6న గుంత కందాల, 10న వెలుగోడు, 13న గట్టు తాండ రైతులకు వెలుగోడులో, 17న బోయరేవుల, 20న అయ్యవారిపల్లి తదితర గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుపుతున్నట్లు తహసీల్దార్ తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నియోజకవర్గ అభివృద్ధే బైరెడ్డి లక్ష్యం

విశాలాంధ్ర- నందికొట్కూరు : నియోజవర్గ అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ సీనియర్ నాయకులు, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అభివృద్ధికి బాటలు వేస్తూ ముందుకు వెళ్లుతున్నట్లు టీడీపీ యువ నాయకులు గూడూరు శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పాండురంగ స్వామి దేవాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల జరిగిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి గురించి ఓ పార్టీకి సంబంధించిన వారు, ఓ ఛానల్ వాళ్ళు తప్పుడు మాటలు మాట్లాడుతూ, తప్పుడు ప్రచారాన్ని చేయడం జరిగిందన్నారు. 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో నియోజవర్గంలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రజల పక్షాన పోరాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం, రాయలసీమ కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన ఓ వర్గానికి, ఓ మతానికి చెందిన వ్యక్తి కాదన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అన్ని కులాలకు చర్చిలు, మసీదులు, దేవాలయాలు కొత్తగా నిర్మించి కట్టించడం జరిగిందన్నారు. ఇది తెలియక కొందరి ప్రోత్బలంతో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదన్నారు.

20 లీటర్ల నాటు సారా స్వాధీనం

విశాలాంధ్ర - వెలుగోడు : మండలంలోని గుంతకందాల గ్రామ పొలిమేరలో పోలీసులు కాపుకాసి సారాయి నిందితులను మంగళవారం పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. పాములపాడు మండలంలోని గుండాల గట్టు గ్రామానికి చెందిన రాజు నాయక్ నుంచి 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై భూపాలుడు తెలిపారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

పాఠశాల బస్సులు తనిఖీ, కేసు నమోదు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణంలో ఆర్టీవో అధికారులు స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్‌లులేని రెండు స్కూల్ బస్సుల డ్రైవర్లపై కేసు నమోదు చేశారు. బస్సుల్లో ఓవర్ లోడింగ్ మీద తనిఖీ చేయడం జరిగింది. ఆర్టీవో అధికారి రవిశంకర్ నాయక్ మాట్లాడుతూ స్కూల్ బస్సుల యాజమాన్యం వారు పర్మిట్, రోడ్ టాక్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు అన్ని సక్రమంగా ఉండేటట్టు చూసుకోవాలన్నారు.

దూర విద్యా విధానానికి ప్రవేశాలు ప్రారంభం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని జూనియర్ కళాశాల నందు 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు పొందుటకు విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యపీఠం నుంచి దూర విద్యా విధానంలో అడ్మిషన్లు పొందుటకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అవకాశం కల్పిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు రఘు రామాచార్యులు తెలిపారు. దూర విద్యా విధానం లో భాగంగా మరిన్ని వివరాలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆఫీస్ కార్యాలయం నందు సంప్రదించాలని ఆయన కోరారు.ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమాలను ఎంపిక చేసుకొని సౌకర్యం ఉంన్నారు.

వాడవాడలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు

విశాలాంధ్ర - నంద్యాల: ప్రజల్లో దేశభక్తి ఉట్టిపడేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండీ ఫరూక్ పిలుపునిచ్చారు. మంగళవారం హర్ ఘర్ తిరంగా సందర్భాన్ని పురస్కరించుకొని పర్యాటకశాఖ ఆధ్వర్యంలో టెక్కే మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారితో కలిసి జండా ఊపి మంత్రి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డీఆర్వో ఎ.పద్మజ, జిల్లా అధికారులు, పాఠశాలల విద్యార్థులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ దేశమంతా ప్రజలు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు ఉత్సాహంగా జరుపుకుంటున్నారని, ప్రతి ఒక్కరూ దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల జీవిత గాధలను గుర్తు చేసుకుని దేశ అభివృద్ధికి పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయాలన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత దేశంలో కులాలు, మతాలు, విభిన్న జాతులు మమేకమై దేశ పురోభివృద్ధికి పాటు పడాలన్నారు. దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ కాపాడాలన్న సత్సంకల్పంతో రాష్ట్ర ప్రధాన మంత్రి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి ప్రతి ఒక్కరూ పాల్గొనేలా పిలుపు నిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర దిశా నిర్దేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అధికారి సత్యనారాయణ, ఆర్టీవో శివారెడ్డి, డీసీహెచ్ఎస్ జప్రూళ్ళ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రం లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో రాంకో సిమెంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేదు కలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాంకో వైస్ ప్రెసిడెంట్ సూర్యకాంత్, మైన్స్ ఏజీఎం సతీష్, నరేష్,మురళి,ప్రధాన ఉపాధ్యా యులు హుస్సేనయ్య ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. వక్తలు మాట్లాడుతూ గతేడాది ఆగస్టు 23న చంద్ర యాన్-3 చంద్రునిపై ల్యాండ్ అయ్యి దేశ గౌరవాన్ని పెంచిందన్నారు. విద్యార్థులు స్పేస్ టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలన్నారు. అంతరిక్షంలో దేశం సాధించిన విజయాలను ప్రతి ఒక్కరూ గుర్తించు కోవాలని, ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు.

గ్రంథాలయ పన్నులను త్వరగా చెల్లించండి

విశాలాంధ్ర - బనగానపల్లె: బకాయి ఉన్న గ్రంధాలయ పన్నులను ప్రభుత్వం త్వరగా చెల్లించాలని గ్రంథాలయ అధికారి బషీర్ అహ్మద్ పేర్కొన్నారు. పాతపాడు గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో నిర్వహింపబడిన పంచాయితీ సెక్రటరీ ల సమీక్షా సమావేశంలో గ్రంథాలయాధికారి జె.బషీర్‌అహమ్మద్ మాట్లాడుతూ, దాదాపు గత పది సంవత్సరముల నుండి గ్రంథాలయ పన్ను లను చెల్లించకుండా ఉన్నందున గ్రంథాలయాల అభివృద్ధి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఈ విషయంలో జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కలెక్టర్ దృష్టికి తీసుకోరాగా, బకాయిల వివరముల జాబితా కోరడమై నందున, వారి ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీ కార్యదర్శి గ్రంథాల యాలకు కట్టవలసిన పన్ను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, మండలాభివృద్ధి అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

టెంకాయ చెట్ల పంపిణీ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం లోని ఐదు గ్రామాల రైతులకు ఉపాధి హామీ పథకం క్రింద టెంకాయ చెట్లను ఏపీవో నిర్మల పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలంలోని డి.వనిపెంట, ముత్యాలపాడు, కేపీ తాండా మద్దూరు, పెద్దబోధనం గ్రామాలకు చెందిన రైతులకు 1540 టెంకాయ చెట్లను పంపిణీ చేశారు. ఏపీవో మాట్లాడుతూ మొక్కలను నాటిన తర్వాత వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

క్లియరెన్స్ అడిగితే పళ్లూడ గొట్టారు

విశాలాంధ్ర - డోన్ రూరల్: క్లియరెన్స్ అడిగితే పళ్లూడ గొట్టారని స్థానిక శ్రీరామ నగర్‌కు చెందిన సురేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్త బస్టాండ్‌కు వెళ్లే దారిలో ఉన్న శ్రీరామ్ ఫైనాన్స్ మేనేజర్ జయరాం, ఫీల్డ్ అసిస్టెంట్, ఆఫీసులో పనిచేసే వారు తనను కులం పేరుతో దుర్భాషలాడుతూ తనపై అకారణంగా దాడి చేశారని సురేష్ తెలిపారు. తాను తీసుకున్న మోటార్ సైకిల్ ఫైనాన్స్‌ను గతంలోనే తీర్చి వేశానని, శ్రీరామ్ ఫైనాన్స్ నుండి తీసుకున్న అప్పు చెల్లించడం జరిగిందన్నారు. అందుకు తగిన ఆధారాలు తెలుపుతూ క్లియరెన్స్ సర్టిఫికెట్ మంజూరు చేయకుండా అనేకసార్లు ఆఫీసు చుట్టూ తిప్పుకుంటు తనను వేదించారని, సర్టిఫికెట్ కొరకు నిలదీయడంతో శ్రీరాం ఫైనాన్స్ మేనేజర్, ఫీల్డ్ అసిస్టెంట్ వారి ఆఫీసులో పని చేసే సిబ్బంది తనపై దాడి చేయడంతో దవడ పండు ఊడిపోయిందని బాధితుడు తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలపై పోలీస్ నిఘా

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామని సీఐ రమేష్ బాబు అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలపాలకు పాల్పడిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మట్కా అక్రమ మద్యం, పేకాట, నాటు సారా దారులపై కేసులు నమోదు చేయడంతో పాటు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన తర్వాత 150 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే పలు గ్రామాలలో అక్రమార్కులపై చర్యలు తీసుకు న్నామన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల జరుగుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

55 మద్యం బాటిల్లు స్వాధీనం : మండలంలోని గోరుమాను పల్లి గ్రామ సమీపంలో అక్రమంగా మద్యంను విక్రయిస్తున్న మేకల రామానాయుడును అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. అతని వద్దనుండి 55 క్వాటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. మద్యంను స్వాధీనం చేసుకుని అతన్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర- రుద్రవరం: వ్యవసాయ రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించ వచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని శ్రీరంగా పురం గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ ఈ సందర్భంగా గ్రామంలో వ్యవసాయ రైతులు సాగుచేసిన వరి పంటను పరిశీలించి, అనంతరం గ్రామంలోని రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మురళీకృష్ణ మాట్లాడుతూ మంచి వ్యవసాయ శిక్షణలో భాగంగా వ్యవసాయ రైతులు సాగుచేసిన పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతుల పాటించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఎలా పొందాలి అనే విషయాలు రైతులతో ముఖాముఖిగా చర్చించారు. మండలంలో ఇప్పటికే 680 కౌలు కార్డులను కౌలు రైతులకు అందజేయడం జరిగిందన్నారు. కౌలు కార్డులు కావాలని రైతులు మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయ అధికారిని సంప్రదించి కౌలు కార్డులను పొందవచ్చన్నారు. మండల తహసీల్దార్ మల్లికార్జునరావు, మండల వ్యవసాయ అధికారి శ్రీకృష్ణ, విస్తరణ అధికారి రాజు రైతు సేవ కేంద్ర సిబ్బంది శ్రీకాంత్, గ్రామ పెద్దలు నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి కృషి : బిషప్

విశాలాంధ్ర - మిడుతూరు: ఎన్నో ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తానని కర్నూలు మేత్రాసన బిషప్ గోరంట్ల జ్వాన్నేస్ అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పల దడియా ఆర్సీఎం విచారణ దేవాలయాన్ని నూతన బిషప్ పరిశీలించారు. నూతనంగా బిషప్ అయిన తర్వాత మొదటిసారిగా విచారణకు వచ్చారు. జిల్లాలోని అన్ని విచారణలకు వెళ్తూ అక్కడి స్థితిగతులను విచారణ గురువులు, విచారణ పెద్దలను అడిగి తెలుసు కుంటున్నారు. చివరి రోజున ఉప్పలదడియ దేవాల యాన్ని సందర్శించి విచారణ గురువు, పెద్దలతో మాట్లాడారు. దేవాలయ ప్రాంగణంలో ఎన్నో ఏళ్ల క్రితం దేవాలయ నిర్మిస్తూ అసంపూర్తిగా నిలిచిపోయిన దేవాలయాన్ని బిషప్ పరిశీలించి, నిర్మాణానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.

ఐచర్ వ్యాన్ ఢీకొని ఇద్దరు దుర్మరణం

విశాలాంధ్ర - పాణ్యం : మండల కేంద్రం డోంగు సమీపంలో ఐచర్ వ్యాన్ ఆటోను ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు దుర్మ రణం చెందారు. వివ రాల్లోకి వెళితే పాణ్యం చెంచు కాలనీ నుండి నంద్యాల వైపు వెళ్తున్న ఆటో, డ్రైవర్ మద్యం మత్తులో రాంగ్ రూట్లో వెళుతూ డోంగు సమీపంలో నంద్యాల నుండి డోన్ వైపు వెళ్తున్న డీసీఎం వ్యాను ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న నంద్యాల పట్టణం సాయిబాబా నగర్, దేవనగర్‌కు చెందిన వెంకట సుబ్బయ్య, శేషయ్య మృతి చెందడం జరిగింది. మృతుని భార్య శేషమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

బాల సంజీవిని కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - పాములపాడు: మండలంలోని, వేంపెంట, సుంకులమ్మ కొట్టాల, శ్రీరామ్ నగర్ కొట్టాల గ్రామాల్లోని ఐదు అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భావతులు, బాలింతలకు, వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ బాల సంజీవిని పథకం ద్వారా వచ్చిన పౌష్టికాహారం కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. మాణిక్యమ్మ మాట్లాడుతూ బాల సంజీవిని పథకం ద్వారా పంపిణీ చేసిన కిట్లలో ఖర్జూర పండ్లు, చిక్కీలు, రాగి పిండి, అటుకులు తదితర పౌష్టిక పదార్థాలు ఉంటాయన్నారు. పౌష్టిక ఆహారంలోపం వలన చాలామంది శిశువులు వివిధ రోగాలతో చనిపోతున్నారని, ఈ లోపాన్ని నిరోధించడానికి అంగన్వాడి కేంద్రాల పరిధిలోని గర్భావతులు, బాలింతలకు, కిశోర బాలికలకు, అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు రకరకాల పౌష్టికాహారం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పౌష్టిక ఆహారాన్ని తప్పకుండా తిని, తమ పిల్లల మంచి భవిష్యత్తు తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వేంపెంట గ్రామ పంచాయతీల్లోని అన్ని అంగన్వాడీ సెంటర్ల వర్కర్లు పద్మావతమ్మ, వెంకటేశ్వరమ్మ, భాగ్యలక్ష్మి, రహమత్ బీ, నాగమణి బాయి, అన్ని అంగన్వాడీ కేంద్రాల హెల్పర్లు, ప్రభుత్వ రిటైర్డ్ టీచర్ వై.దానమయ్య, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : కార్మిక వర్గం కోసం నిరంతరం పోరాడే ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలు సెప్టెంబర్ 1, 2, 3వ తేదీల్లో విశాఖ పట్నంలోని స్టీల్ ప్లాంట్ నందు జరుగుతున్నాయని, ఈ సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ప్రతినిధులు వస్తారని ఈ సమ్మేళనాలను జిల్లాలోని కార్మికవర్గం జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మునిప్ప, సీపీఐ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సుంకయ్యలు పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ నంద్యాల జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షులు రఘురాంమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని బ్యాంకింగ్, భీమా, రైల్వే, టెలికాం అన్నింటిలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నారన్నారు. ధనిక, పేద అంతరాలు పెరిగిపోతున్నాయని, గత ప్రభుత్వంలో అంగన్వాడీ, మున్సిపాల్ రంగాల్లో అనేక వీరోచిత పోరాటాలు చేసి ప్రభుత్వ నిర్బంధాలను, యస్మాలను తలదన్నే రీతిలో సమ్మె చేశారని ఆ సమయంలో ఏఐటీయూసీ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు నాగిరెడ్డి, జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎం.రమేష్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.శివ బాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు అబ్బాస్, నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి.శ్రీనివాసులు, బి.శ్రీని వాసులు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్వర్, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి జులేఖ, చంద్రకళ తిరుపాలమ్మ హాస్పిటల్ మెడికల్ ఎంప్లాయిస్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుశీలమ్మ, తులసమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోటయ్య, రంజిత్, శివరాం, మస్తాన్, వరలక్ష్మి, సుబ్బమ్మ, సునీత, సుజాత, శ్రీదేవి, ఆటో యూనియన్ నాయకులు ఆనందు, సీనియర్ నాయకులు సంజీవులు, బనగానపల్లె నాయకులు బాల సంజీవుడు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో మెలిగి ఉత్తమ ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణను అలవర్చుకొని, తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి రాజయ్య పాల్గొన్నారు. కళాశాల సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు పుష్ప గుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ ఎంతో కీలకమన్నారు. విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లను అలవర్చుకుని, ఇష్టంతో చదువుతూ ఉత్తమ ఫలితాలనుసాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. సీనియర్, జూనియర్ విద్యార్థులందరూ స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. కళాశాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది సహకారంతో 2024లో కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన 8 మంది విద్యార్థులకు బహుమతులను అందించారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి రాజయ్యను ఘనంగా సన్మానించారు. అధ్యాప కులు శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, బాల ఓబన్న, నాగమల్లేషుడు, రాజా దిలీప్ కుమార్, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

నాటు స్థారా స్థావరాలను ధ్వంసం చేసిన సెబ్ పోలీసు సిబ్బంది

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో వున్న సిద్దాపురం చుట్టుపక్కల వున్న అడవిలోను, వంకల్లోను ఆత్మకూరు ఎస్ఈబీ స్టేషన్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది కలసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ అధిరాజ్ సింగ్ రానా, అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాలు మేరకు మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 600 లీటర్లు బెల్లపు ఊట, 10 లీటర్లు సారాను ద్వాంసం చేసి, కేసు నమోదు చేశారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించ వచ్చని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం మండలంలోని చక్రవర్తులపల్లె గ్రామంలో రైతులు ప్రకృతి వ్యవసాయంతో సాగు చేసిన వివిధ పంటలను జిల్లా వ్యవసాయ అధికారి, ప్రకృతి వ్యవసాయ డీపీఎం నరేంద్ర రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీలు పరిశీలించారు. రైతు జయరామి రెడ్డి సాగు చేసిన పంటలను పరిశీలించి, వారు పాటించే ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. ఖరీఫ్ 2024 ఈ పంట నమోదు, ఈ పంట నమోదులో ఎదురయ్యే సమస్యల గురించి గ్రామ వ్యవసాయ సహాయకులను అడిగి తెలుసుకున్నారు.

సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుంచి నిలిచిపోయిన తాగునీటి సరఫరా

- ఇబ్బందుల్లో 12 గ్రామాల ప్రజలు
- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - రుద్రవరం. ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించాలనె లక్ష్యంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించి హరి నగరం సమ్మర్ స్టోరేజ్ బ్యాంకు నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పథకం క్రింద రుద్రవరం, ఆళ్లగడ్డ మండలాలలోని 23 గ్రామాలకు తాగునీటిని సరఫరా చేయాల్సి ఉంది. ప్రస్తుతం 12 గ్రామాలకు మాత్రమే తాగు నీటిని సరఫరా చేస్తున్నారు. ఆళ్లగడ్డ, పడకండ్ల, చింతకుంట్ల, పాలసాగరం, ఎంవీ నగర్, హరి నగరం, చిత్రేనిపల్లి, ముకుందాపురం, ఆలమూరు, నరసాపురం, ముత్తలూరు, నల్లవాగుపల్లె గ్రామాలకు మాత్రమే నీటి సరఫరా జరుగుతుంది. అయితే గత రెండు వారాల నుంచి నీటి సరఫరా ఆగిపోవడంతో ఈ గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది. సమ్మర్ స్టోరేజ్ నిర్వహణకు కేటాయించిన అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీటి సరఫరా ఆగిపోవడంతో తాగు నీటికి ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుంది. అధికారులు స్పందించి వెంటనే గ్రామాలకు తాగునీటి సరఫరాను అందించాలని కోరుతున్నారు.

త్వరలోనే నీటి సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటాం - ఏఈ రమేష్ బాబు : హరి నగరం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుంచి నీటి సరఫరా నిలిచిపోయిన విషయం వాస్తవమే. అయితే రిజర్వాయర్ నుండి సమ్మర్ స్టోరేజ్ బ్యాంకుకు పంపింగ్ జరుగుతుంది. ఇటీవల రిజర్వాయర్‌లోకి భారీగా నీరు చేరుతుందన్నారు. దీంతో పంపింగ్‌కు ఉపయోగించే మోటార్లను రిజర్వా యర్ నుంచి బయ టకు తీయడంతో నీటి సరఫరా పంపింగ్ నిలిచి పోయింది. నీటిమట్టం తగ్గగానే ఉదావిధిగా పంపింగ్ చేసి తాగునీటి సరఫరాను యధావిధిగా కొనసాగిస్తాము.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 14, ఆగస్టు 2024

18న కేసీ కెనాల్, హంద్రీలో కాలుష్యంపై రౌండ్‌టేబుల్ సమావేశం

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: నగరంలో ప్రవహిస్తున్న కేసీ కెనాల్, హంద్రీకాలువలో పెరిగిపోతున్న కాలుష్యంపై ప్రజా స్వామ్య సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎస్టీయూ భవన్‌లో ఈనెల 18న రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం కన్వీనర్ ఎం.రామకృష్ణారెడ్డి తెలిపారు. కేసీ ప్రవహిస్తున్న 6 కి.మీ., హంద్రీ ప్రవహిస్తున్న 4 కి.మీ., రోజురోజుకు కాలుష్యం పెరిగిపోతుందన్నారు. ఈ కెనాల్‌లోని నీటిని సాగు,తాగునీటి అవసరాలు ప్రజలు ఉపయోగిస్తారన్నారు. ఈ కెనాల్‌లలో నగరంలోని మురికి నీరు కలవడంతో పాటు చెత్తా, చెదారం అంతా పడవేయడం వలన దుర్వాసనతో పాటు దోమలు పెరిగి అంటువ్యాధులు ప్రభలుతున్నాయని తెలిపారు. హంద్రీలో పెద్దఎత్తున చెట్లు పెరగడంతో చిన్న పాటి చిట్టడవిగా మారిందన్నారు. ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందచేసిన ఎటువంటి ఫలి తం లేకుండా పోయిందన్నారు.దీనిపై నగరంలోని విద్యార్థి, యువజనులు, ప్రజాస్వామ్య వాదులు మేధావులు ,ప్రజాసంఘాల నాయకులు, వామపక్ష నాయకులతో కలసి ఉద్యమాన్ని తీవ్ర తరం చేయాల్సిన అవసరం ఉందన్నారు.కెనాల్స్‌లోని కాలుస్యంపై ఈనెల 18వ తేది ఆదివారం ఎస్టీయూ భవన్‌లో జరుగు రౌండ్‌టేబుల్ సమావేశం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తుంగభద్ర నీటి వృధాను అరికట్టాలి-సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు: తుంగభద్ర ప్రాజెక్టు నుండి వృధాగా పోతున్న నీరును ఎత్తు పోతల పథకం ద్వారా ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల గ్రామాల్లోని కుంటలు, చెరువులు నింపి రైతుల వ్యవసాయానికి సాగునీరు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరులో సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఎల్లెల్సీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈధర్నా కార్యక్రమానికి సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా అధ్యక్షత వహించారు.ఈ ధర్నాకు సీపీఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, నాయకులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి బీటీ చిన్నన్న పాల్గొని మాట్లాడుతూ ఎమ్మిగనూరు మంత్రాలయం నియోజకవర్గంలో రైతులు వర్షంపై ఆధారపడి వ్యవసాయ పంటలు పండిస్తున్నారన్నారు. సకాలంలో వర్షాలు రాకపోతే కరువు విలయ తాండం చేస్తుందని, అలాంటి పరిస్థితులలో తుంగభద్ర ప్రాజెక్టునుండి వృధాగా లక్షల క్యూసెక్కుల నీరు పోతుంటే రైతుల గుండెలు తరుక్కుమంటున్నాయన్నారు.ఆనీరే ఉంటే పుష్కలంగా సంవత్సరకాలంలో రెండు పంటల పండిస్తామని రైతులు చెప్పడం జరిగిందన్నారు. పాలకుల ముందు చూపు లేకనే నీరు వృధాగా పోతుందని అలా పోకుండా రిజర్వాయర్లు నిర్మించి నీరు నిలువుంచితే రైతుల జీవితాలు బాగుపడతాయన్నారు.సీపీఐ,ప్రజాసంఘాల నాయకులు మాలిక్, దాదావలి, విజయేంద్ర, రాజీవ్, మల్లికార్జున గౌడ్, ఖాజా నరసింహులు, రహిమాన్, శ్రీరాములు, ఇనస్, రవి, ఇస్మాయిల్,హనుమంతు, రాము, యోహాన, సుంకన్న, గోపాల్,అజార్,ఎల్లప్ప, సునీల్, షరీఫ్‌లు పాల్గొన్నారు.

ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి
ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర-పత్తికొండ: నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లాఉపాధ్యక్షులు అల్తాఫ్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దయ్య, హనుమేష్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు ఎమ్మెల్యే కేఈ. శ్యాం బాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం టెట్,డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఈ ప్రాంత నిరుద్యోగులు సుదూర ప్రాంతాలకు కోచింగ్‌కు వెళ్లలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. నిరుద్యోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పత్తికొండలోనే ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ బాలికల వసతి గృహాల్లో ప్రవేశాలు కల్పించాలన్నారు. పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు, మద్దికేర రహదారి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు నజీర్, రవి పాల్గొన్నారు.

అక్టోబరు 29వ తేది డ్రాఫ్ట్ ఎలెక్ట్రోల్ రోల్‌ను తయారు చేసుకోవాలి
రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: స్పెషల్ సమ్మరీ రివిజన్‌కు సంబంధించి అక్టోబరు 29వ తేది నాటికి డ్రాఫ్ట్ఎలెక్ట్రోల్ రోల్‌ను తయారు చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్ అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.మంగళవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ఎన్నికల సమ్మరీ రివిజన్, తదితర అంశాలపై అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి మాట్లాడుతూ సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా రూపొందించడానికి ఈనెల 20 నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు బిఎల్‌ఓలు ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ చేయడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 19వ తేదీ నుంచి 28 వరకు దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం నిర్వహించి, అక్టోబర్ 29వ తేదీన సంక్షిప్త ముసాయిదా ఓటర్ల జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 29 నుంచి నవంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామన్నారు. డిసెంబర్ 24వ తేదీలోగా అభ్యంతరాలపై వచ్చిన దరఖాస్తుల పరిశీలించి పరిష్కార చేయడం జరుగుతుందన్నారు. 2025 జనవరి 6వ తేది నాటికి సంక్షిప్త సవరణ ఓటర్ల తుది జాబితా ప్రచురించాలన్నారు. ఎన్నికల కమీషన్ సూచించిన మార్గదర్శకాలు తూచ తప్పకుండా అమలు చేయాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్‌ఓ కె.మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-దేవనకొండ: మండల కేంద్రమైన దేవనకొండలో ఆదర్శ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీ నాగరాజుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ బీసీ బాలురవసతి గృహం మూతపడటంతో ఇప్పటికే చాల మంది విద్యార్థులు విద్యను అభ్యసించలేక అర్థాంతరంగా విద్యను ఆపేశారని ఆందోళన వ్యక్త చేశారు. తక్షణమే వసతి గృహం పునఃప్రారంభించడంతో పాటుగా బీసీ బాలికల వసతిగృహం ఏర్పాటు చేయాలని ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు,భాస్కర్,నాయకులు ఉమేష్,అరవింద్, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

రెండు టిప్పర్లు సీజ్

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : ఓర్వకల్లు మండలంలోని పూడిచెర్లలో అక్రమంగా గ్రావెలుతరలిస్తున్నట్లు మంగళవారం సమాచారం రావడంతో సంబంధిత ప్రాంతాన్ని తనిఖీ చేయగా..సర్వే నంబర్ 372 ప్రాంతం నుండి గుట్టపాడు ఏపీఐసీ పార్కులో బ్లాక్‌డాగ్ రోడ్డును నిర్మించేందుకు గ్రావెల్ తరలిస్తున్నట్లు ప్రభుత్వ పనులకు తీసుకెళుతున్నట్లు తెలిసింది. రెండు టిప్పర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషనుకు తరలించి, తగుచర్యలు తీసుకుంటామని జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ టి.రాజశేఖర్ తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్ దిలీప్ సిబ్బంది పాల్గొన్నారు.

వాడు మగాడ్రా బుజ్జీ..
పగలే ఇంట్లో చోరీ చేస్తూ పట్టుబడిన దొంగ..!

విశాలాంధ్ర-వెల్దుర్తి: ఇంటి దొంగతనాలు చేస్తూ పట్టుబడ్డ సంఘటన మండల కేంద్రమైనవెల్దుర్తిలో మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో చోటు చేసుకుంది. ఇదిలా ఉండగా ఓ ఇంటిలో దొంగతనం చేస్తున్న దొంగను చూసి కుటుంబసభ్యులు షాక్‌కు గురయ్యారు. వెంటనే కోలుకొని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకొని దొంగను పోలీస్ స్టేషన్ కు తరలించారు. అప్పటికే మూడిళ్లు కొల్లగొట్టిన దొంగ ఒక ఇంట్లో నగదు, మరో ఇంట్లో కమ్మలు, మూడో ఇంట్లో ఏమీ లభించలేదు. అంతటితో ఆగకపోగా నాలుగో ఇంట్లో చోరీ చేస్తుండగా సదరు ఇంటి సభ్యులు సమాచారం ఇవ్వడంతో దొంగను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. చోరి చేసిన సొమ్ముని దొంగ నుండి స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరిగిందన్నారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు గ్రామస్తులు దొంగతనం చేసిన తీరున ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ వాడు మగాడ్రా బుజ్జీ మెచ్చుకోవడం కొసమెరుపు.చోరీ చేసిన దొంగ తెలంగాణ గద్వాల జిల్లా ఇటికాల మండలం ఉద్దండపురం గ్రామానికి చెందిన అశోక్‌రెడ్డి అని పోలీసులు తెలిపారు.

దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లయన్ డా.రాయపాటి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవఉత్సవాలు పురస్కరించుకొని ఆజాదీకా అమృత్ మహోత్సవ్ -హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాల్లో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మె ల్విన్ జోన్స్ ఆధ్వర్యంలో స్థానిక వెంకటరమణ కాలనీలో కె.ఎన్.ఆర్ పాఠ శాల విద్యార్థులు 150 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీని నిర్వహించారు. డా. రాయపాటి శ్రీనివాస్, లయన్ గోపీనాథ్‌లు జాతీయ జెండా, లయన్స్ జెండాలను ఊపి ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. 15న తమఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలన్నారు.

ఘనంగా జరిగిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ

హొళగుంద: స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో మంగళవారం హొళగుంద మండలంలో భారతీయ జనతా పార్టీ, మండల కమిటీ మరియు బీజేవైఎం ఆధ్వర్యంలో కేంద్ర పార్టీ ఇచ్చిన పిలువు మేరకు మండలంలో మండల అధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. నేషనల్ కౌన్సిల్ నెంబర్ చిదానంద, సీనియర్ నాయకులు జక్కన్న చారి, బీజేవైఎం అధ్యక్షుడు బసవ, చిన్న మండల వైస్ ప్రెసిడెంట్ వీరేష్, మండల ప్రధాన కార్యదర్శి ఉల్లిగన్న, మహేష్, దుర్గప్ప, ఆంజనేయ, కాలప్ప, ఆదేప్ప, బలరాంరెడ్డిలు పాల్గొన్నారు.

పంద్రాగస్టుకు పక్కాగా ఏర్పాట్లు చేయండి

కర్నూలుసిటీ: నగరంలోని జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం జరగనున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను నగరపాలక కమిషనర్ పి.వి. రామలింగేశ్వర్ ఆదేశించారు. మంగళవారం పరేడ్ మైదానాన్ని అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు.నగరపాలక పరిధిలోని నీటిసరఫరా, పారిశుద్ధ్య పనులకు సంబంధించి చర్యలుచేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్యాధికారి విశ్వేశ్వరరెడ్డి, ఎంఈ షాకీర్, సెక్రటరీ నాగరాజు, ఏఈ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, శానిటేషన్ ఇంస్పెక్టర్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

అమ్మ పేరిట ఒక చెట్టు నాటండి

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్: ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదేశాలను ప్రకారం పీకే ఫ్రెండ్ నామ్ ప్రోగ్రాంలో భాగంగా రాయలసీమ విశ్వవిద్యాలయంలో 2 వేల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ ఛాన్సర్ ఎస్ టి కే నాయక్ మాట్లాడుతూ చెట్లు ప్రగతికి మెట్లు అని మొక్కలను నాటి వాటిని సంరక్షించడం వలన పర్యావరణ సంరక్షించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల పండ్ల మొక్కలు వేల్లంగి ఉసిరి బాదం చింత మరియు మెడికల్ ప్లాంటెన్స్ నాటారు.

గురుకుల పాఠశాలకు క్రీడా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-కల్లూరు: హార్ట్‌టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం చిన్నటేకూరు ఐఐటి నీట్‌అకాడమీలో క్రీడాసామాగ్రి పదిమ్యాట్స్ అందజేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు రవినాయక్ తెలిపారు. ఈ సందర్భంగా అకాడమీ ఇంచార్జ్ ప్రత్యూష మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడాలు కూడా విద్యార్థి దశలో ఒక భాగమని అందుకు ట్రస్టు ద్వారా ఈ మ్యాట్ల అందించినందుకు రవి నాయక్‌ను అభినందించారు.వాటిని పిరమిడ్, జూడో, రేజిల్లింగ్, తైక్వాండో క్రీడలకు ఆదుకోవడానికి మంచి సహాయపడుతుందని వారు పేర్కొన్నారు. శోభారాణి, రంగనాయకులు, లక్ష్మీనారాయణ, తన్వీర్, కిరణ్ పాల్గొన్నారు.

సర్వజన వైద్యశాలలోని అక్రమాలపై విచారణ జరిపించాలి

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కొట్లాది రూపాయల అవినీతి జరిగిందని, ఈ అక్రమాలపై ఉన్నతాధికారులు విజిలెన్స్ అధికాలచే విచారణ జరిపించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఏసిబి, విజిలెన్స్ అధికాలను కలిసి పిర్యాదు చేసినట్లు మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2020లో సూపరింటెంట్ నరేంద్రనాథ్ రెడ్డి విధులు నిర్వహించిన సమయంలో అనేక అక్రమాలు జరిగాయని వాటిపై విచారణ జరిపించి ప్రజాధనాన్ని రికవరీ చేయాలన్నారు. ప్రధానంగా ఆరోగ్యశ్రీ,ఉద్యోగుల జీతాలు ఇవ్వలేదన్నారు.పైగా 20ఏళ్ల నుంచి పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను తీసి వేయటం జరిగిందన్నారు. ఆరోగ్య శ్రీ కింద వచ్చే వివిధ రకాలైన మందులు, సర్జికల్ పరికరాలతో పాటు కెమికికల్స్ వంటి వాటిలో కోట్లలో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయన్నారు.శానీటేషసన్ నందు నెలకు రూ.15 లక్షలు, సెక్యూరిటీ నందు రూ. 5లక్షలతో పాటు ఒక్కోక్క సెక్యూరిటీ పోస్ట్‌కు లక్ష చొప్పున 100 పోస్టులను తన ఏజెన్సీ ద్వారా తీసుకో వటం జరిగిందని వారు ఆరోపించారు.

సర్పంచులు-కార్యదర్శులకు శిక్షణ

విశాలాంధ్ర-సి.బెళగల్: మండల పరిధిలోని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజుల శిక్షణలో భాగంగా మంగళవారం క్షేత్రస్థాయి శిక్షణ పర్యటనలో భాగంగా కంబదహాల్‌లోని ఎస్ డబ్ల్యు పిసి షెడ్ దగ్గర వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏసిరాముడు మరియు ఈ ఓ ఆర్ డి సందీప్ తదితర అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు

విశాలాంధ్ర-బళ్ళారి చౌరస్తా: విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సదరన్‌పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఏపీ లిమిటెడ్, తిరుపతి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావుఅధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక విద్యుత్ భవన్ సమావేశ మందిరంలో కే.సంతోషరావు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కె.సంతోష రావు మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో ఎక్కడ అలసత్వం ప్రదర్శించొద్దని హెచ్చరించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం తగ్గించాలన్నారు. విద్యుత్ నియంత్రికల పట్ల జాగ్రత్తలు పాటిస్తూ, అధికలోడు ఉన్న 33 కెవి లైన్,12 కెవి లైన్లను అధనంగా కొత్త ఫీడర్లను నిర్మించుట, లో-వోల్టేజ్ సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. రోడ్డు క్రాసింగ్ లైన్ల ఎత్తు పెంచుట, లైన్ల నిర్వహణపై అశ్రద్ధ వహించరాదని, అధికారులు, కార్మికులు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి సంస్థపై నమ్మకాన్ని చూరగొనాలన్నారు.పీఎం సూర్య ఘర్ గురించి ప్రజలకు అవగాహనకు అవసరమైన ప్రచారం చేయాలని కోరారు. సమావేశంలో ఆపరేషన్ అండ్ మెయి టైనెన్స్ చీవ్ జనరల్ మేనేజర్ ఆర్. పద్మ, ఏపీఎస్పీడీసీఎల్ ఆర్ అండ్ ఐఏ జనరల్ మేనేజర్ కేఆర్ ఎస్ ధర్మజ్ఞాని, కర్నూలు ఉమ్మడి జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.ఉమాపతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ పి.ఓబులేష్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ జే. చిన్న రాఘవులు తదితరలు పాల్గొన్నారు.

పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-కల్లూరు: మండల పరిధిలోని చిన్నటేకూరులో పింఛన్ల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం చిన్న టేకూరు సెక్రటరీ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కర్నూలు, చైర్మన్ శాశ్వితలోక్ ఆదాలత్ కర్నూలు జడ్జిలు. 10 న్యాయ సేవల గురించి ప్రజలకు వివరించారు. డీపీవో నాగరాజునాయుడు, ఎంపీడీఓ చంద్రశేఖర్ రెడ్డి, ఏవో షరీష్ ఈవో ఆర్డి కిషోర్, సర్పంచు లక్ష్మన్న పాల్గొన్నారు.

ట్రాక్‌మ్యాన్ ఉరివేసుకొని ఆత్మహత్య

విశాలాంధ్ర-పెద్దకడబూరు : అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణానికి చెందిన కురువ శివ లింగప్ప (57)రైల్వేలో ట్రాక్ మ్యాన్ ఉద్యోగంచేస్తూ విధి నిర్వహణలో భాగంగా గుంతకల్లు నుంచి మంత్రాలయం వెళ్తూ ఆదోని మాధవరం రోడ్డులోని పెద్దకడబూరు మండలంలోని చిన్నతుంబళం గ్రామ సమీపంలో రోడ్డుపై లారిలో ఐచర్ వాహనంలో టాపు యాంగ్యులర్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి మంగళవారం తెలిపారు. మృతుని కొడుకు లింగప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

రెవెన్యూ రికార్డులు ఎత్తుకెళ్లడంతో గోల్మాల్

విశాలాంధ్ర-హొళగుంద : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ నరసమ్మ కుమారుడు పంప రెవిన్యూ రికార్డులు ఎత్తుకెళ్లడంతో గోల్మాల్ జరిగిందని ఆలూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ పంపాపతి ఆరోపించారు. తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేసి ఆయన మాట్లాడుతూ కొందరు భూకబ్జార్ చేశారని భూ కబ్జాదారులకు అనుకూలంగా చేయడానికి రెవెన్యూ రికార్డులు తారు మారు చేయడానికి రెవెన్యూ అధికారులు సహకరించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వేళల్లో మాత్రమే రెవిన్యూ రికార్డులు తీసుకెళ్లాల్సి ఉన్నప్పుడు రాత్రి 8:30 గంటలకు రెవెన్యూ రికార్డులను పరిస్థితి ఏముందని వారు ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ చర్యలు తీసుకుని రెవెన్యూ రికార్డుల గోల్మాల్ పట్ల విచారణ చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ నాయకులు ఎర్రిస్వామి, దిడ్డి వెంకటేష్, తిప్పన్న, గర్జప్ప తిమ్మారెడ్డి యాదవ్, నూర్ తదితరులు పాల్గొన్నారు

సామాజిక తనిఖీలో బయటపడ్డ అక్రమాలు

విశాలాంధ్ర-క్రిష్ణగిరి: ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల్లో నిర్వహించిన వాటిపై సామాజిక బహిరంగ చర్చ వేదిక నిర్వహించారు. మంగళవారం క్రిష్ణగిరిలో ఉపాధి కార్యాలయం ఆవరణలో సామాజిక చర్చ వేదిక నిర్వహించగా ఈచర్చ వేదికకు ముఖ్య అతిథిగా డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి , అడిషనల్ పీడీ మాధవిలత హాజరయ్యారు. ఈ సమావేశంలో అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి పనులు, హౌసింగ్, పంచాయతీరాజ్, పెన్షన్‌లపై ఎస్ఆర్పి విజయభాస్కర్ ఆధ్వర్యంలో డీఆర్పీలు సోషల్ ఆడిట్ కొనసాగించారు. ఈ ఆడిట్‌లో భాగంగా గ్రామాల్లో వెళ్ళడైన అవినీతి అక్రమాలు గ్రామసభలో చదివి వినిపించారు. ఉపాధి పనుల్లో కొలతలు తక్కువ ఉండి బిల్లులు చేసిన వాటికి ఎన్ని మీటర్లు తక్కువఉన్నాయో ఆపనిని వెంటనే చేయాలని పిడి అమర్నాథ్‌రెడ్డి ఆదేశించారు. రైతులు పండ్ల మొక్కలసాగులో బిల్లులు మంజూరై మొక్కలు లేని పొలాల్లో వెంటనే మొక్కలు నాటాలని ఉపాధి సిబ్బందికి ఆయన తెలిపారు. ఆదేశించిన పనులను వెంటనే చేయకపోతే నివేదికలో కనపరిచిన 12 లక్షలను రికవరీ చేస్తామని ఆయన హెచ్చరించారు. పనులు గుర్తించి నిధులు మంజూరై కూడా పనులు చేయని పనులకు పెనాల్టీగా 27 వేల రూపాయలు రాశారు. ఉపాధి పనుల అక్రమాల్లో బయటపడిన అవినీతికి రికవరీ 65 వేలు అయినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ భాస్కర్ ,అంబుడ్స్ మాన్ చంద్రశేఖర్, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ గంగాధర్, అసిస్టెంట్ డి వివో ఆదినారాయణ, ఏపిడి లక్ష్మణ్, ఏపీవో శేషిరెడ్డి, ఈసీ చెన్నకేశవులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండు విస్తరణతో పాటు మౌలిక వసతులకు చర్యలు చేపట్టాలి



విశాలాంధ్ర-సి.బెళగల్ : సి.బెళగల్‌లోని బస్టాండు పురోగతి విస్తరణ చేపట్టాలని, మండల పరిధిలోని గ్రామాల నుండి వచ్చే ప్రజలకుమరుగుదొడ్ల నిర్మాణం,మౌలిక వసతులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని, అధికారులు వీటిపై దృష్టి సారించాల ని ఎంపీటీసీలు, సర్పంచులు ఎంపీడీవోను కోరారు. మంగళవారం సర్వసభ్య సమా వేశం ఎంపీపీ మునియప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు మండలంలో ఇదివరకు చేపట్టిన పనులు గురించి వివరించారు. ఈ స మావేశంలో మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ మాట్లాడుతూ ఐదెక రాల లోపు భూమి ఉన్న రైతులు ఎవరికైనా డ్రిప్ అవసరమున్న వారు అంతర్జాలంలో చేసుకోవాలన్నారు. ఏడేళ్లకు ముందు తీసుకున్న రైతులు మాత్రమే అర్హులన్నారు. ఎస్సీ రైతులకు అయితే 90 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని మిగతా వారికి 50 శాతం మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. పశువైద్యాధికారి ప్రవీణ్ మాట్లా దుతూ వర్షాకాలంలో పశువులకు గాలికుంటువ్యాధి ఎక్కువగా సోకుతుందని త్వర లోనే పశువులకు టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి అధి కారులు వారి ప్రగతి నివేదికలు సమావేశం దృషికి తీసుకెళ్లారు.ఎంపీడీవో ఏసీ రాముడు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే ఉద్యోగులు సమయపాలన పాటించి వైద్యశాల కొచ్చే ప్రజలకు అందుబాటులో ఉండి సరైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు.

ఈసమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గోసేనాయక్, పంచాయతీరాజ్ ఏఈ, ఈఓఆర్‌డి సందీప్, ఏపీఓ లక్ష్మన్నతో పాటు ఆయా శాఖల అధి కారులు పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

విశాలాంధ్ర -చిప్పగిరి: ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండల పరిధిలోని నగర డోన గ్రామ సమీపంలోని రోడ్డు ప్రమాదంలో షికారి సుగుణ (35) అనే మహిళ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గుంతకల్,ఆలూరు రహదారిపై బోలేరో వాహనం ఢీకొని గుంతకల్లు పట్టణానికి చెందిన సికారి సుగుణ అనే వివాహిత మహిళమృతి చెందింది. షికారి సుగుణ షికారు గోపి దంపతులు నగరడోన గ్రామ సమీపంలోని పంట పొలాలకు జింకలు రాకుండా కాపల కాసేవారు.సికారి గోపి,సుగుణ తమ ద్విచక్ర వాహనంపై గుంతకల్లు నుండి నగరడోన వైపు వస్తుండగా బొలేరో ఏపీ 39 టీయు 5536 వాహనం ముందు వైపు టైర్ పంచరై ఎదురుగా వస్తున్న ఎక్సెల్100 ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.హుటాహుటిన క్షతగాత్రులను అంబులెన్సో గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా,ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక షికారి సుగుణ మృతి చెందిందని దీంతోచిప్పగిరి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

హొళగుందలో వర్షం-రైతుల ముఖాల్లో ఆనందం

విశాలాంధ్ర-హొళగుంద : మండలంలో మంగళవారం ఓ మోస్తారు వర్షం కురిసింది. వర్షం లేక ఖరీఫ్ వంటలు వాడు ముఖం పట్టాయి వర్షం లేక ప్రజలు దేవదేవులకు ప్రత్యేకపూజలు చేశారు. వర్షంకోసం రోజు ఎదురుచూస్తున్న తరుణంలో మండలంలో వర్షం కురవడంతో రైతు ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. హొళగుంద, ఎల్లార్తి, సులువాయి, కోయిలతోట, ముద్దటమాగితోపాటు ఇతర గ్రామాల్లో వర్షం కురిసింది. తుంగభద్ర డ్యామ్ 19వ గేట్ నీటిలో కొట్టుకుపోయి లక్షలాది క్యూసెక్కుల నీటిని అధికారులు వృధాగానదికి విడుదల చేశారు. ఎల్లెల్సీ దిగువ కింద పండించే ఆయకట్ట పంట పొలాలకు నీరు సాలకపోవడంతో రైతులు ఆందోళన చెందారు. కురిసిన వర్షం పంటలకు గజ్జి హళ్లి రైతు రాము పేర్కొన్నారు. వంకలు, వాగులు వరద నీటితో పొంగి ప్రవహించాయి పంటలదిగుబడికి కష్టంతీరిందని రైతన్నలు తెలిపారు.

ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దుతా-ఎమ్మెల్యే గౌరు చరిత

విశాలాంధ్ర-కల్లూరు: కల్లూరు అర్బన్ వార్డులను ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దరు తనవంతు కృషి చేస్తానని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు.స్థానికరాఘవేంద్రనగర్‌లో అభివృద్ధి పనుల్లో భాగంగా రూ. 70 లక్షలతో మురుగునీటి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ఎంతగానో పాటుపడుతుందని పేర్కొన్నారు. ఏమైనా ఇబ్బందులుంటే ప్రజలు నేరుగా తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.కార్యక్రమంలో మేయర్ రామయ్య, వార్డ్ ఇన్చార్జి శైలజ, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీవీఆర్ హెల్తీ బేబీ పోటీలు



విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: జీవీఆర్ వైద్యశాల ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి సెప్టెంబరు 14 వరకు పిల్లలకు జీవీఆర్ హెల్తీబేబీ పోటీలు నిర్వహిస్తున్నట్లు జీవీఆర్ మేనేజింగ్ డైరెక్టర్ డా.ఎం భువనేశ్వరీ, చీఫ్ కన్సల్టెంట్ బీఎస్ రాంప్రసాద్‌లు తెలిపారు. మంగళవారం వైద్యశాలలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలులో వైద్యశాల ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు అయిందన్నారు. నరసింగరావుపేటలో 25 ఏళ్లు అవుతున్నందున సిల్వర్‌జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీలను 0-12 నెలలు, 1-3 ఏళ్లలోపు బేబీలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు రూ.25 వేల బహుమతులు అందచేస్తున్నామురు.ఈనెల 14న పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతుందని సెప్టెంబరు 14 వరకు ఈ పోటీలునిర్వహిస్తామన్నారు. సెప్టంబరు 17న పేషంట్స్ సేఫ్టీ దే రోజు బహుతుల ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీతో పాటు సదుపాయాలు ఉన్నాయని తెలిపారు.

ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా గిరిజావాణి

విశాలాంధ్ర-ఆదోని రూరల్: బీజేపీలోని ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా అల్వారు మతం మహర్షి గిరిజావాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథిని కుటుంబసభ్యులతో గౌరవప్రదంగా కలిశారు.గిరిజావాణి మీడియాతో మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతగా కొనసాగిస్తా నన్నారు.ఎమ్మెల్యే డా.పార్థసారథి, బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలకంఠ,జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు శ్రీనివాసులు, పెద్దల సహకారంతో పెద్ద బాధ్యతని ఇవ్వడం జరిగిందన్నారు. కమిటీలో జంగమ మరియు వీరశైవ లింగాయత్ సామాజికవర్గానికి ప్రాధాన్యత ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు.

అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: పదో తరగతి విద్యార్థినీలు ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలు శ్రద్ధగా విని మంచి ఫలితాలు సాధించాలని డిప్యూటీడీఈవో వెంకటరామిరెడ్డి సూచించారు. మంగళవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థినీ లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని, ప్రణాళికాబద్ధంగా చదివినట్లయితే మంచి ఫలితాలు సాధించవచ్చుఅ న్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, చదువుకున్న పాఠశాలను జీవితంలో మరచిపోకూడదన్నారు.

ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు భ్రమరాంబ, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 14, ఆగష్టు 2024

ఘనంగా అంతర్జాతీయ అవయవ దాన దినోత్సవం

విశాలాంధ్ర - నంద్యాల : అంతర్జాతీయ అవయవదాన దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ రాజకుమారి ఆదేశాల మేరకు శాంతిరాం మెడికల్ కళాశాల నందు వైద్య విద్యార్థులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అవయవదానంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శాంతిరాం విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎం.శాంతిరాముడు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శారదా బాయ్, కర్నూలు రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆనంద్ కుమార్, శాంతిరాం వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చవన్ సి.కృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అవయవాదానంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు అవగాహన కలిగించారు. డాక్టర్ ఎన్.శాంతిరాముడు మాట్లాడుతూ రెడ్ క్రాస్ వారు ఇలాంటి కార్యక్రమం మన కళాశాలలో నిర్వహించడం శుభ పరిణామమని, భవిష్యత్తులో మీరు వైద్యులు అయినప్పుడు బ్రెయిన్ డెడ్ అయిన వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ శారదాబాయి మాట్లాడుతూ బాడీ డొనేట్ చేసిన నంద్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావినూతల దుర్గాప్రసాద్ అంగీకార పత్రాన్ని నంద్యాల మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేశారు. రెడ్ క్రాస్ కర్నూల్ చైర్మన్ గోవిందరెడ్డి మాట్లాడుతూ కార్నియా సేకరిస్తున్నామని, నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ బలోపేతం అయ్యేంతవరకు కర్నూలు నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఆనంద్ ప్రొజెక్టర్ ద్వారా శరీరంలోని ఎనిమిది అవయవాలు వెంట్రుకలు, చర్మం, కన్నుజాలము దానము చేయవచ్చని, కొన్నింటిని బ్రతికి ఉన్నప్పుడు దానం చేయొచ్చన్నారు. శరీర దానానికి, అవయవదానానికి అంగీకరించిన బేతంచర్ల పట్టణానికి చెందిన బ్లడ్ రవి, హనీఫ్, సురేంద్ర, ఆనంద్ గురూజీ, రేణుక, న్యాయవాది దుర్గ ప్రసాద్ తదితరులను సన్మానించి సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, తిలకపల్లి చైతన్య, నాగ సురేంద్ర, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలను పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు త్వరలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ప్రజా ప్రతి నిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16 నుండి రెవెన్యూ సదస్సుల కార్యక్రమం జరగాల్సి ఉందని, అయితే సాధారణ బదిలీలు ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని త్వరలోనే నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే రెవెన్యూ సదస్సుల నిర్వహణకు షెడ్యూల్ రూపొందించడం జరిగిందని, ప్రభుత్వం నుండి రివైజ్డ్ తేదీలు రాగానే, షెడ్యూల్‌లో తేదీలు మాత్రమే మార్పు చేయవలసి ఉంటుందన్నారు. సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ముఖ్యంగా భూ వివాద సమస్యలపై 70 నుండి 80 శాతం అర్జీలు ప్రజల నుండి వస్తున్నాయని, వాటి కోసం ఇంత దూరం రాకుండా ఈ సదస్సుల వల్ల వీటిని గ్రామాల్లోనే పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వో, నోడల్ అధికారి, దేవదాయ శాఖ అధికారి, రిజిస్ట్రేషన్, అటవీ, సర్వేయర్, వక్ఫ్ బోర్డ్ అధికారులందరూ కలిసి ఒక టీంగా ఏర్పడి ఒక గ్రామానికి సంబంధించిన రికార్డ్స్ తీసుకొని సంబంధిత గ్రామానికి వెళ్లి ప్రజల నుండి అర్జీలను తీసుకుంటారని, అవసరమనుకుంటే ఫీల్డ్‌లో వెరిఫై చేసి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం రెవెన్యూ సదస్సుల కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు. టీమ్‌లను సూపర్వైజ్ చేసేందుకు జిల్లా నుండి ఒక సీనియర్ అధికారిని మండల నోడల్ ఆఫీసర్‌గా నియమించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.రెవెన్యూ సదస్సుల కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ కోఆర్డినేటర్‌గా ఉంటారన్నారు.. షెడ్యూల్ ఫైనల్ అయిన తర్వాత ప్రజా ప్రతినిధులకు, రైతు సంఘాలకు, టీమ్ లకు అందచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.. పబ్లిసిటీలో భాగంగా రెవెన్యూ సదస్సుల వివరాలతో కరపత్రాలను తెలుగులో తయారుచేసి, సదస్సు నిర్వహణకు రెండు రోజులు ముందుగానే ఆయా గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియచేయాలని సబ్ కలెక్టర్, ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు. సదస్సుల్లో రెవెన్యూ సదస్సులు పెద్ద గ్రామాలైతే ఒక రోజు, చిన్న గ్రామాలైతే సగం రోజు నిర్వహించే విధంగా సంబంధిత తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే సమయంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వెరిఫై చేసుకొనుటకు గాను ఆర్ ఓ ఆర్, 1 బి, అడంగల్, వెబ్ ల్యాండ్ 1 బి, తదితర రికార్డులను తీసుకొని వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ప్రజల నుండి తీసుకున్న ప్రతి అర్జీకి ఎండార్స్మెంట్ ఇవ్వాలని, అదే విధంగా ఆన్లైన్ లో కూడా ఫీడ్ చేయాలన్నారు. అర్జిదారుడికి ఇచ్చే ప్రతి ఎండార్స్మెంట్ తెలుగు భాషలో స్పష్టంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. తీసుకున్న ప్రతి అర్జీని 45 రోజులలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. మ్యూటేషన్స్ కి సంబంధించిన అర్జీలు రాగానే, ఆలస్యం కాకుండా వారితో అక్కడే దరఖాస్తు చేయించే విధంగా మీ సేవ కౌంటర్ ఒకటి ఏర్పాటు చేసుకోవాలన్నారు.. ప్రతి గ్రామానికి సంబంధించిన మ్యాప్ పెద్ద సైజులో తయారు చేయాలని అందులో పట్టా భూమి, ప్రభుత్వ భూమి, అటవీ భూమి, వక్ఫ్ బోర్డ్ భూముల వివరాలను వివిధ రంగులలో రూపొందించి తయారు చేసే విధంగా సర్వేయర్‌కి ఆదేశాలు జారీ చేయడంతో పాటు అబ్స్ట్రాక్ట్ కూడా రూపొందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ గత ఐదేళ్ళ కాలంలో పత్తికొండ మండలంలో దొంగ పాస్ పుస్తకాలు, ఆన్లైన్లో ఎక్కించుకోవడం లాంటి సంఘటనలు చాలా జరిగాయని, వీటిని పరిష్కరించే విధంగా పత్తికొండ టౌన్ లో రెవెన్యూ సదస్సు ఒక్కరోజు కాకుండా మూడు నుండి నాలుగు రోజులు నిర్వహించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు.. సదస్సులో పాల్గొనే అధికారులు ప్రజల సందేహాలకు విసుక్కోకుండా ఫ్రెండ్లీ గా, ఓపికతో సమాధానం చెప్పాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - చాగలమర్రి : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో యూటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ముందంజలో ఉం టుందని జిల్లా యూటిఎఫ్ అధ్యక్షుడు పివి ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఐజయ్యలు పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని గొడెగనూరు, మద్దూరు, పెద్దబోధనం, చిన్నవంగలి, చింతలచెరువు, చాగలమర్రి పట్టణంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంను చేపట్టారు. అనంతరం ఎమ్మార్సీ కార్యాలయం మౌళిక వసతులు కల్పించాలన్నారు. యూటిఎఫ్ జిల్లా ఆర్థిక కార్యదర్శి బాబాపకృద్దీన్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు డెన్ని జాన్సన్ పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - నందికొట్కూరు: పట్టణంలోని స్థానిక డిగ్రీ కళాశాల నందు మంగళవారం జాతీయ పతాక మహోత్సవం, అంతర్జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత మాట్లాడుతూ దేశ భక్తిని ప్రతి ఒక్కరిలో ఉండాలని, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందన్నారు. యువత అన్ని రంగాల్లో రాణించినప్పుడే ప్రతిభావంతులై దేశానికి సరైన సేవ అందించగలరన్నారు. అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ మన త్రివర్ణ పతాకాన్ని పింగళి వెంకయ్య నిర్మించిన విధానాన్ని తెలిపి జాతికి అంకితం చేసిన ఈ జెండాను ప్రతి ఒక్కరు శిరస్సు ఎత్తి సగర్వంగా దేశ గౌరవాన్ని చాటి చెప్పాలన్నారు. తెలుగు శాఖ డాక్టర్ ఎం.అన్వర్ హుస్సేన్ మాట్లాడుతూ త్రివర్ణ పతాక ఔన్నత్యాన్ని తెలియజేస్తూ మేరా భారత్ మహాన్ అంటూ ప్రతి యువకుడు అభివృద్ధి పథంలో నడవాలన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులు త్యాగాలను గుర్తు చేసుకోవాలి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంను నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్.రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులంతా భారత స్వాతంత్రోద్యమ సమరయోధులు గుర్తు చేసుకోవాలని వారి స్ఫూర్తిని ఉనికి పుచ్చుకోవాలని, స్వాతంత్ర దినోత్సవం గురించి ప్రజల్లో అవగాహన కలిగించాలని వివరించారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు హర్ ఘర్ తిరంగాపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు అధ్యాపకులు పట్టణం లోని పలు కాలనీలలో ర్యాలీగా నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కృష్ణదాసు, అన్నపూర్ణ, లక్ష్మీదేవి, సంటి రెడ్డి, పుల్లయ్య, కృష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాంకుల ద్వారా రైతులకు విరివిగా రుణాలు ఇవ్వండి

విశాలాంధ్ర - నంద్యాల: రైతుల భూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పంట రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి కేంద్ర సహకార బ్యాంక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రైతుల భూములకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి కేంద్ర సహకార బ్యాంకుల ద్వారా రైతులకు పంట రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద చేపట్టిన మల్టీపర్పస్ గోడౌన్ల సెంటర్లు, లార్జెస్ట్ గ్రైన్ స్టోరేజ్ నిర్మాణంలో ఉన్నటువంటి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గోడౌన్లకు కావాల్సిన స్థలాలను అన్వేషించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా సహకార అధికారిని కలెక్టర్ ఆదేశించారు. సహకార సంఘాలన్నింటిని కంప్యూటీకరణ చేసి సంబంధిత ఉద్యోగులకు తగు శిక్షణ ఇవ్వాలన్నారు. సర్వర్లలో వచ్చే సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించుకోవాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. 2025 సెప్టెంబర్ నుండి చేపట్టాల్సిన పశుగణనను జాగ్రత్తగా నిర్వహించాలని పశుసంవర్ధక శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే పథకాలను సమర్థవంతంగా ఉపయోగించుటకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశం చారు. జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ సహకార బ్యాంకుల కంప్యూటీకరణ 20శాతం పూర్తయిందని, అక్టోబర్ 2 నాటికి 56 సంఘాలలో కంప్యూటీకరణ పూర్తి చేస్తామన్నారు. సహకార సంఘాలలో జరుగుతున్న కార్యక్రమాలు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ కు వివరించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధికారులు శివలీల, పశుసంవర్ధక శాఖ అధికారి గోవింద నాయక్, వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణ వాటి లాభాలపై అవగాహన

విశాలాంధ్ర-చిప్పగిరి: గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ, వాటి లాభాలపై శిక్షణ తరగతులు నిర్వహించామని జిల్లా పంచాయతీ రిసోర్స్ పర్సన్ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. మంగళ వారం బంటన హాల్ గ్రామము నందు వర్మ కాంపోస్టు తయారీపై సర్పంచులకు, పంచా యతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి కొండయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ సర్పంచులకు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజులు పాటు శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండవ రోజైనా మంగళవారం చిప్పగిరి మండల పరిధిలోని బంటన హాల్ గ్రామం నందు వర్మ కాంపోస్టు తయారీపై మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచులకు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందన్నారు. చెత్త నుండి సంపద సృష్టి, పరిసరాల పరిశుభ్రతపై గ్రామాలలో పారిశుధ్యం నివారణే ధ్యేయంగా తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకే రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కనుక ప్రతి సర్పంచ్ వారి వారి గ్రామాల అభివృద్ధి కొరకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో యు ఆర్ డి ఓ బాలన్న, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: గ్రామ పంచాయతీలో చెత్త సంపద కేంద్రాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా పంచాయతీకి వనరులు పెరుగుతాయని ఈఓపిఆర్డీ మహేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం శిక్షణ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో మండలంలోని సర్వాయి పల్లె గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించిన చెత్త సంపద కేంద్రంలో గ్రామ సర్పంచులు, కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ప్రతి గ్రామపంచాయతీలో ఈ విధంగా ఏర్పాటు చేసుకుంటే గ్రామాల పరిశుభ్రతతో పాటు, పంచాయతీకి వనరులు పెరుగుతాయని సూచించారు.

రేపు మాంసపు విక్రయాలు, జంతు వధ నిషేధం

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని కర్నూలు నగరంలో మాంసము విక్రయాలు జంతువులను నిషేధిస్తూ నగరపాలక సంస్థ కమిషనర్ పీవీ రామ లింగేశ్వర్ మంగళవారం సర్క్యులర్ జారీ చేశారు. అమ్మకపు దారులు కబేళాలు, మాంసము దుకాణాలను మూసివేయాలని పేర్కొన్నారు. ఎక్కడ జంతువులను వధించడం, మాంసమును విక్ర యించడం చేయరాదని, హోటల్స్, రెస్టారెంట్ల నందు మాంసం అమ్మ రాదని వివరించారు. ఈ నిబంధనలు అతిక్రమించడం చట్టరీత్య నేరమని, అలాంటి వారిపై భారీ జరిమానా విధించి వ్యాపార లైసెన్స్‌ను రద్దు చేయడమే కాకుండా చట్ట పరమైన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

గ్రామ పంచాయతీ చట్టాలపై అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర -క్రిష్ణగిరి: గ్రామపంచాయతీ చట్టాల పైన అవగాహన తప్పనిసరిగా ఉండాలని స్టేట్ అబ్జర్వర్ వెంకటరత్నం అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి ఎంపీడీవో కార్యాలయంలో రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని స్టేట్ అబ్జర్వర్ వెంకట్రత్నం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలు బలోపేతం కావాలని ప్రతి ఏడాది చట్టాల పైన గ్రామ సర్పంచ్ లకు కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచులు సమావేశానికి హాజరు కాకపోవడం ఎంతో బాధాకరమన్నారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి సర్పంచులను గ్రామ ప్రజలు ఎన్నుకొని అధ్యక్షుడిగా నియమిస్తారు వారు పంచాయతీ చట్టం ప్రకారం గ్రామాన్ని పరిపాలించాలన్నారు. సమావేశంలో ట్రైనింగ్ అయిన అధికారులు ఎన్నో విషయాలు తెలియజేస్తారు ఆ విషయాలన్నీ సర్పంచ్, కార్యదర్శి తప్పకుండా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో రామస్వామి రిసోర్స్ పర్సన్స్ మస్తాన్వలి సుంకన్న, శ్రీధర్ మూర్తి, పంచాయతీ కార్యదర్శులు మంజుల, అనుష, సుమిత్ర కరిమునిసా, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

విశాలాంధ్ర - సి.బెళగల్: మండల కేంద్రమైన సి.బెళగల్‌తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజుల శిక్షణలో భాగంగా రెండవ రోజు క్షేత్రస్థాయి శిక్షణ పర్యటనలో భాగంగా కంబదహాల్ గ్రామ పంచాయితీలోని ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ దగ్గర ఆయా గ్రామాల సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు, ఫ్లావ్ మిత్రలకు, షెడ్ మిత్రలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏసిరాముడు, ఈవోఆర్డీ సందీప్ తదితర అధికారులు పాల్గొన్నారు.

పెద్ద లక్ష్మమ్మదేవి, చిన్న లక్ష్మమ్మదేవికి పూర్ణకుంబ పూజలు

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులో వెలసిన గ్రామదేవతలు శ్రీ శ్రీ పెద్ద లక్ష్మీదేవి, చిన్న లక్ష్మమ్మ దేవికి తిప్పారెడ్డి నాగమ్మ గారి శ్రీమతి వెంకటేశ్వర్, సత్యనారాయణ రెడ్డి కుమారుడు అమర్నాథ్ రెడ్డి అమ్మవార్లకు పట్టు సారెలను, ఒడిబియ్యం సమర్పించారు. శ్రావణమాసం రెండవ మంగళవారం శుక్లపక్షం నవమి రోజున పెద్ద లక్ష్మమ్మ దేవి, చిన్న లక్ష్మి దేవికి ఆలయ పూజారి విశ్వబ్రాహ్మణ నరసింహాచారి అమ్మవారు లకు పట్టు వస్త్రములు తో అలంకరించి ఒడిబియ్యం సమర్పించి ఆకు పూజ, కుంకుమార్చనలతో అమ్మవార్లను పూజించి ధూప దీప నైవేద్యములు సమర్పించి అమ్మవారులను పూజించి మహా మంగళహారతితో అమ్మవార్లకు ధూపం సమర్పించారు. కార్యక్రమంలో నాగమ్మ గారి తిమ్మారెడ్డి దంపతులు నరవ శశిరేఖ, నరవ రమాకాంత్ రెడ్డి రవి కుమార్ రెడ్డి, నాగమ్మగారి కుటుంబ సభ్యులు అమ్మవార్లను పూజించి మొక్కులు తీర్చుకున్నారు.

కొలిచే వారికి కొంగు బంగారంగా చింతాలముని, నల్లారెడ్డి

- నేటి నుండి ఉత్సవాలు

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోని తంగరడొన గ్రామంలో కొలిచే వారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలను బుధవారం నుండి నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పార్వతి, సర్పంచు శంకరమ్మ, ఎంపీటీసీ నరసప్ప, గ్రామ పెద్దలు సీతారామరెడ్డి, వెంకన్న, మాజీ ఎంపిటిసి జయలక్ష్మి తెలిపారు. మంగళ వారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రావణమాసంలో శ్రీశ్రీ చింతల ముని, నల్లారెడ్డి స్వాములు గురువు శిశువులు బంధానికి ప్రత్యేకంగా ఈ దశమి ఉత్సవాలు జరుగు తాయిన్నారు. దశమి ఉత్సవాలు సందర్భంగా శ్రీ చింతల ముని, నల్లారెడ్డి స్వాముల ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. దశమి ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాముల ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గురువు శిష్యులైన శ్రీ చింతలముని నల్లారెడ్డి స్వాములను ప్రత్యేక పూల మాలలతో అలంకరించి రాత్రి ఆలయ ధర్మకర్త పార్వతి ఇంటి నుండి స్వామివారి ఆభరణాలను మేళతాళాలతో భజన భజంత్రీలతో ఆలయానికి తీసుకువచ్చి చింతలముని అశ్వాన్ని ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరిస్తారు. 15న గురువారం తెల్లవారుజామున కుంకుమార్చన, పంచామృ తాభిషేకం, ఆకుపూజ వంటి ప్రత్యేక పూజలు ఆలయ పురోహితులు నిర్వహిస్తారు. శ్రీ చింతల ముని స్వామి ఆలయం నుండి స్వామివారి అశ్వ వాహనాన్ని పల్లకిని గ్రామ పూర్వవీదల గుండా ఊరేగిస్తూ నల్లారెడ్డి స్వామి వారి ఆలయానికి చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం తిరుగు ఊరేగింపులో స్వామివారి అశ్వానికి భక్తులు పండ్లు మితాయిలు తినిపిస్తారు. అశ్వం పండ్లు, మిఠాయిలు తింటే భక్తులు కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం 16న శుక్రవారం శ్రీ చింతల ముని, నల్లారెడ్డి స్వాముల ఆలయంలో స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. చివరి రోజు ప్రతి ఏడాది లాగానే అరధానోత్సవాలతో ముగుస్తాయి.

హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పత్తికొండ: హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రజలందరూ ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కేఈ. శ్యాంబాబు సూచించారు. కేంద్ర మంత్రి నుండి వచ్చిన జాతీయ జెండాను మంగళవారం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుకు ఆయన నివాసంలో పత్తికొండ పోస్టుమాస్టర్ కృష్ణ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా నేటి తరానికి తెలుపాలన్నారు. దేశభక్తిని పెంపొందించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. 78 ఏళ్ల స్వాతంత్ర్యం పండుగ సందర్భంగా 23 కోట్ల మంది భారతీయులు తమ ఇళ్లపై జాతీయ పతాకాన్ని ఎగుర వేయాలన్నారు. రేపటి స్వాతంత్ర్య దినోత్సవం వరకు ఈ స్ఫూర్తిని కొనసాగించడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థి సంఘాలు తిరంగా ర్యాలీలు నిర్వహించి ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలన్నారు.

గ్రామాల్లో అభివృద్ధికి కృషి చేయండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని ఎంపీడీవో మహబూబ్ ఖాన్, ఈవోఆర్డి తాహెర్ హుస్సేన్ అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆర్జీఎస్ఏ కార్యాచరణ ప్రణాళిక 2024-25పై మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు చేపట్టిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం రెండవ రోజు కొనసాగింది. గ్రామాల్లో రైతులు వర్మీ కంపోస్టు ఏర్పాటు చేసుకొని సహజ సిద్ధంగా వర్మీ కంపోస్ట్‌ను తయారు చేసే విధానంపై మెలకువలను ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ముఖ్యంగా నాలుగు విషయాలపై సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. స్ట్రీట్ లైట్లు, పారిశుద్ధ్యం, షెడ్ల నిర్వహణ, వర్మి కంపోస్టు తయారీపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ వివరాలు ట్రైనింగ్ మేనేజ్మెంట్ పోస్టర్లో నమోదు చేయాలని డిజిటల్ అసిస్టెంట్లను ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, ఘన వ్యర్థాల నిర్వహణ రికార్డుల నిర్వహణ వంటి అంశాలను వివరించామన్నారు.

ఆర్.కృష్ణాపురం గ్రామంలో వర్మీ కంపోస్ట్ కేంద్రం పరిశీలన: మండలంలోని ఆర్.కృష్ణాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్ట్ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. అధికారులు ఫీల్డ్ విజిట్ క్రింద సందర్శించి వానపాముల ఎరువు తయారీ విధానంపై శిక్షణ ఇచ్చారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు రైతులు ముందుకు రావాలని ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని ఈవోఆర్డీ తాహెర్ హుస్సేన్ పేర్కొన్నారు.

అవయవ దానం ఎందరికో ప్రాణదానం

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: మనిషి మరణించిన అవయవాలు దానం చేయడం ద్వారా అతని శరీరంలోని అవయవాలు మరికొందరికి పునర్జన్మను ప్రసాదిస్తాయని లయన్స్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ బాల మద్దయ్య అన్నారు.ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్.ఆర్ హాస్పిటల్లో జరిగిన అవగాహన కార్యక్రమంలో మాజీ ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ అధ్యక్షుడు, లయన్స్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ బాల మద్దయ్య పాల్గొని మాట్లాడారు. అవయవ దానంపై ప్రజల్లో ఉన్న అనుమానాలు అపోహలను పోగొట్టడానికి ఈ అవగాహన కార్యక్రమం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. న్యూరో సర్జన్, స్ట్రోక్ స్పెషలిస్ట్ డాక్టర్ రోహిత్ మాట్లాడుతూ బ్రెయిన్ డెడ్ దశలో ఉన్న వారి నుండి వారి కుటుంబ సభ్యుల అనుమతితో అవయవదానం ద్వారా 8 మందికి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. లయన్స్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ రాయ పాటి శ్రీనివాస్ మాట్లాడుతూ అవయవ దానం చేయడానికి ముందుకు రావాలని వయ స్సుతో నిమిత్తం లేకుండా ఎవరైనా అవా యదానం చేయవచ్చని, కుటుంబ సభ్యుల అనుమతి తప్పనిసరి కాబట్టి అవ యవ దాన ధ్రువీకరణ పత్రాన్ని అందించే దాతృత్వం ఉన్నవాళ్లు కుటుంబ సభ్యులకు తప్పనిసరిగా అవగాహన కల్పించాలన్నారు. జూనియర్ డాక్టర్లు, ఆసుపత్రి స్టాఫ్, పేషెంట్లు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యా కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - ఆస్పరి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన పూజారి తాయన్నను మంగళవారం ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది శాలువా పూలమాలతో మంగళ వారం ఘనంగా సత్కరించారు. చైర్మన్ పూజారి తాయన్న మాట్లాడుతూ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల తల్లి దండ్రులు ఎంతో నమ్మకంతో తనను చైర్మన్‌గా ఎన్నుకున్నారని, తన పదవీకాలంలో హై స్కూల్ అభివృద్ధికి, మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన ఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్, టీడీపీ యువ నేత గిరి గౌడ కు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ సీనియర్ నాయకులు తిమ్మన్న, టీడీపీ మాజీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సంజప్ప, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సంజన్న, టీడీపీ యువ నాయకుడు సతీష్ కుమార్, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.